
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.8, కనిష్ఠం 16.5
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
ఆదివారం 11 ఫిబ్రవరి 2024





● ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయం



● బ్యానర్లను ఏర్పాటు చేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు (ఫైల్)



బల్దియాలో.. నిధుల లొల్లి!

- ఆదిలాబాద్ బల్దియాలో వివాదానికి దారి తీస్తున్న నిధుల నిలిపివేత
- రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు బ్రేక్
- గతేడు సెప్టెంబరు 22న టీయూఎఫ్ఐడీసీ కింద మంజూరు
- అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నిలిచిపోయిన నిధుల విడుదల ప్రక్రియ
- మా నిధులు మాకు కావాలంటో పట్టణంలో బ్యానర్ల ఏర్పాటు
- ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ బల్దియా కౌన్సిలర్ల నిరసన
- పోటాపోటీగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రచారం
- పొంతనలేని సమాధానం చెబుతున్న సంబంధిత అధికారులు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ బల్దియాలో అభివృద్ధి నిధుల నిలిపివేత కొత్త వివాదానికి దారి తీస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటిలో మౌలిక వసతులను కల్పించేందుకు గతేడు సెప్టెంబరు 22న టీయూఎఫ్ఐడీసీ (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) కింద రూ.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ జీవో నెం. 51ని జారీ చేసింది. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నిధుల విడుదల నిలిచిపోయింది. ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో. మంజూరైన నిధులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఖర్చు చేయకుండా నిలిపి వేయాలని రాష్ట్రస్థాయి అధికారులు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో అసలు లొల్లి మొదలయ్యింది. మున్సిపల్ పరిధిలో మొత్తం 49 వార్డులు ఉన్నాయి. ముఖ్యంగా కేఆర్‌కే కాలనీ, బంగారుగూడ, రణదివ్యనగర్ కాలనీ, ఖానాపూర్, బొక్కల్‌గూడ, తదితర శివారు ప్రాంతంలోని కాలనీల్లో మొత్తం 47 పనులను చేపట్టేందుకు నిధులను మంజూరు చేస్తూ గత ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసింది. ఈ నిధులతో ఆయా కాలనీల్లో మురికి నీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉంది. కాని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఆ పనులను చేపట్టేందుకు ఆసక్తి చూపక పోవడంతో వెనుకబడిన కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. పలు కాలనీల్లో రోడ్ల పైననే మురికినీరు పారి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. దీంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు పలు వ్యాధుల బారీన పడుతున్నారు. అయిన పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

అభివృద్ధికి అడ్డుపుల్ల

పట్టణ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం రూ.50 కోట్ల నిధులను మంజూరు చేసినా.. నిరుపయోగంగానే మారింది. గత ఐదు మాసాల క్రితం నిధులను మంజూరు చేసిన పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికీ అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను రూపొందించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టడం లేదు. ఇన్నాళ్లు ఎలక్షన్ కోడ్ పేరుతో కాలయాపన చేసిన అధికారులు.. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలు రావాల్సి ఉందని దాటవేస్తున్నారు. అయితే, ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలతో అభివృద్ధి పనులను నిలిపి వేసినట్లు తెలుస్తున్నా.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు. ఇప్పటికే పూర్తి కావాల్సిన పనులను ప్రారంభించక పోవడంతో పలు కాలనీ వాసులు ఆందోళనకు దిగేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేస్తూ జీవోలను జారీ చేసినా.. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టక పోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వినూత్న నిరసన

గతంలో మంజూరైన నిధులతో వెంటనే పనులను చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ కౌన్సిలర్లు వినూత్న నిరసనకు దిగారు. గత నాలుగైదు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో మా నిధులు మాకు కావాలంటూ బ్యానర్లను ఏర్పాటు చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వం బల్దియాలో అభివృద్ధి చేపట్టేందుకు నిధులను మంజూరు చేస్తే.. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఆ నిధులను తొక్కిపెడుతోందంటూ ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బల్దియా నిధులకు సంబంధించిన బ్యానర్లు చర్చనీయాంశంగా మారాయి.

పోటాపోటీ ప్రచారం

బల్దియాకు మంజూరైన నిధులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు పోటా పోటీ ప్రచారానికి దిగారు. గతంలోనే రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని బీఆర్ఎస్ కౌన్సిలర్లు చెబుతుండగా.. కొత్తగా మరిన్ని నిధులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. ఇటీవలే మున్సిపల్ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తుంది. రూ.50 కోట్ల నిధులల్లో రూ.రెండు, మూడు కోట్లను తగ్గించి.. సుమారుగా రూ.47కోట్ల పనులకు ప్రభుత్వ ఆమోదం దక్కే అవకాశం ఉందని తెలిసింది. గతంలో మంజూరైన నిధులను నిలిపి వేయాలని, ప్రభుత్వం ఎలాంటి జీవోను జారీ చేయకుండానే మౌకిక ఆదేశాలతో అధికారులు అభివృద్ధి పనులను చేపట్టక పోవడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధిపై కాంగ్రెస్, బీఆర్ ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నా.. బీజేపీ నేతలు మాత్రం సైలెంట్ అయిపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రత్యేక చొరవను తీసుకుని గతంలో మంజూరైన రూ.50 కోట్ల నిధులతో పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

: జోగు ప్రేమేందర్, మున్సిపల్ చైర్మన్, ఆదిలాబాద్

గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఖర్చు చేయకుండా ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదు. వీలైతే అదనంగా మరిన్ని నిధులను మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి పాటు పడాలి. గతంలో ఎమ్మెల్యే జోగురామన్న ప్రత్యేక చొరవతో రూ.50కోట్లను మంజూరు చేసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసిన నిధుల మంజూరుకు అనుమతి ఇవ్వక పోవడం సరైన పద్ధతి కాదు. ముఖ్యంగా వెనుకబడిన కాలనీల్లో మురికి నీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉంది.

ప్రభుత్వ ఆదేశాలతోనే..

: తిరుపతయ్య, మున్సిల్ ఈఈ, ఆదిలాబాద్

ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలతో గతంలో మున్సిపాలిటికి మంజూరైన రూ.50కోట్ల నిధులను నిలిపి వేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వ ఆదేశాలతో పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. రూ50కోట్ల నిధులకు పరిపాలన పరమైన అనుమతులు వచ్చిన ఇంకా టెండర్లను నిర్వహించ లేదు. ఏదైనా ప్రభుత్వ ఆదేశాలతోనే ముందుకు వెళ్లాల్సి ఉంటుంది.

సంక్షిప్త సమాచారం




తల్లిదండ్రులతో సాయికృష్ణ

కరంజీవాసికి గ్రూప్-4లో రాష్ట్రస్థాయి ర్యాంకు

భీంపూర్, ఫిబ్రవరి 10: భీంపూర్ మండలం కరంజి(టి) గ్రామానికి చెందిన బక్కి రమేష్, మమతల దంపతుల కుమారుడు సాయికృష్ణ యాదవ్‌కు గ్రూప్-4 ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించాడు. ఆయన తండ్రి రమేష్ ఆదిలాబాద్‌లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాయికృష్ణకు స్టేట్ ర్యాంక్‌పై తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

'రేపు మార్కండేయ జయంతి'

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 10: ఈ నెల 12న మార్కండేయ జయంతి ఉత్సవం సందర్భంగా ఉదయం 6 గంటలకు మహారుద్రాభిషేకం, 9 గంటలకు పల్లకీ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు శ్రీమార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పల్లకీ శోభాయాత్ర శ్రీమార్కండేయ ఆలయం నుంచి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధులైన నెహ్రూచౌక్, పంజాబ్ చౌక్, అంబేద్కర్ చౌక్, అశోక్‌రోడ్, తిర్పెల్లి, మహాలక్ష్మివాడ మీదుగా తిరిగి ఈ శోభాయాత్ర ఆలయానికి చేరుకుంటుందన్నారు. అలాగే పల్లకి సేవ అనంతరం మధ్యాహ్నం 1గంటకు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఆలయ కమిటీ అధ్యక్షుడు మాటేటి రాజు, ప్రధాన కార్య దర్శి దాసరి సాయి ప్రశాంత్, కోశాధికారి మెరుగు సాయి కృష్ణ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి : రాధ

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 10: మండలం పరిధిలో ఉన్న 30 గ్రామ పంచాయతీలలోని గ్రామాలలో పారిశుధ్య పనులపై ప్రత్యేకదృష్టి సారించాలని ఎంపీడీవో రాథోడ్ రాధ అన్నారు. శనివారం మండలంలోని దేగామ, భోస్రా గ్రామాలలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7నుంచి గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య పనులను ప్రాంభించామని గ్రామాలలో రోడ్లన్నీ పరిశుభ్రంగా, చెత్తాచెదారం లేకుండా పారిశుధ్య కార్మికులు పనులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇందులో ఎంపీటీసీ సోంటకే గజానంద్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు

● జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్.. ఎరోడ్రమ్ భూముల పరిశీలన

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 10: ప్రభుత్వ భూములు అక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఎరోడ్రమ్ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఎరోడ్రమ్‌కు ప్రభుత్వం కేటాయించిన స్థలం, సరిహద్దు వివరాలను సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



● ఎరోడ్రమ్ భూములను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

గత పాలకుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి జరగలేదు

● కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు

తలమడుగు, ఫిబ్రవరి 10: గత పాలకుల నిర్లక్ష్యంతోనే జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు పరిశ్రమల శాఖ రిటైర్ జనరల్ మేనేజర్ జాదవ్ రామ్‌కిషన్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పరిపాలించిన నాయకులు ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ.. వాటి గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రైల్వేలైన్ల నిర్మాణాల ప్రతిపాదనల తప్ప ప్రారంభోత్సవాలు లేవన్నారు. జిల్లాలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు వినియోగించే విధంగా చర్య చేపడుతలేదన్నారు. జిల్లాలో యూనివర్సిటీ లేక ఇందులో మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. అదేవిధంగా మూతబడ్డ సిమెంట్ పరిశ్రమను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో తనకు సంబంధాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి హయంలో యువ నాయకులుగా పని చేశానన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన సమయంలో తాంసి, తలమడుగు మండలాల్లో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించి ఎన్నో సేవలు అందించానన్నారు. అనంతనం తలమడుగు మండల జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ఎంపీపీ కల్యాణలక్ష్మి రాజేశ్వర్, ఎంపీటీసీలు, కార్యకర్తలు, సీనియర్ పార్టీ నాయకులతో కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు లభిస్తే భారీ మెజార్టీతో గెలుస్తానన్నారు. అంతేకాకుండా ఆదిలాబాద్ జిల్లాలో అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ ప్రకాష్ రావు, వెంకట్ యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ రాంకిషన్‌నాయక్

'సర్వేల పేరుతో ఇబ్బందులకు గురి చేయవద్దు'

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో ఒకటి గృహలక్ష్మి మిస్ అయిన ప్రజలకు యాప్ డౌన్‌లోడు చేసుకుని సర్వేలు చేయాలని, ఆశా వర్కర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో నరేందర్‌రాథోడ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు సర్వేలు చేయమని చెప్పడం జరిగిందని, కమిషనర్ ఆ పని మీది కాదు.. చేయకూడదని హామీ ఇచ్చారన్నారు. రెండు నెలల నుంచి పారితోషకాలు రావడం లేదని, పండుగలను అప్పు చేసి జరుపుకున్నామన్నారు. ఆశాలకు ఇచ్చిన ఫోన్లు సరిగా పని చేయడం లేదని, అలాంటి పరిస్థితుల్లో ఆశాలను సర్వేలు చేయడం సరికాదన్నారు. ఇందులో జిల్లా కార్యదర్శి ఎం.సుజాత, హారిక, సుజాత, సునిత, తదితరులు పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు



ఉట్నూర్‌లో నిరసన తెలుపుతున్న నర్సులు, ఉద్యోగులు

కొనసాగుతున్న నర్సుల నిరసన

ఉట్నూర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ నిరసన మూడు రోజులుగా కొనసాగుతోంది. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్‌ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి బొంకంటి సుభాష్ ఆధ్వర్యంలో మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి నేరుగా ప్రభుత్వమే లేదా కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సకాలంలో వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇంటి అద్దెలు ఇవ్వలేక పోతుండడంతో ఇళ్ల యజమానులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాలు ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్‌రెడ్డి, భానుప్రసాద్, వెంకటేష్, ప్రతాప్, గంగాధర్, సూర్య, రాకేష్, గుణవంత్, అశ్విని, రమేష్, జ్యోత్స్న, అరుణ్, ఆసుపత్రి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



గోండుల డప్పు చప్పుళ్లతో పొలిమేరకు వెళుతున్న గిరిజనులు

మార్మోగిన జై జంగు.. జై లింగో

● గిరిజనుల ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు

తాంసి, ఫిబ్రవరి 10: జై లింగు.. జై జంగు అంటూ నామస్మరణ చేస్తూ గిరిజనులు గ్రామ పొలిమేరలోకి బయలుదేరారు. శనివారం మండలంలోని లింబుగూడ, అట్నంగూడ గ్రామాలకు చెందిన పలువురు గిరిజనులు దీక్షను తీసుకుని తమ ఆరాధ్య దైవమైన దేవికి మహాపూజలు నిర్వహించారు. గిరిజనుల సంప్రదాయ డోలు చప్పుళ్ల మధ్య ముందుగా గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గిరిజనులు, మహిళలు, పిల్లాపాపలతో పాటు అందరూ గ్రామ పొలిమేరలో దేవత వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే నైవేద్యం సమర్పించి అన్నదానం చేశారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఈయేడు సుమారు 252 మంది జై లింగో జై జంగు దీక్షను తీసుకున్నారు.

సీసీఐ, రైల్వేలైన్ మంజూరుపై ప్రస్తావించాల్సింది : సీపీఎం జిల్లా కార్యదర్శి

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 10: అసెంబ్లీలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి, విమానాశ్రయం నిర్మాణం గురించి ప్రస్తావించడం అభినందనీయమని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సీసీఐ పునరుద్ధరణ, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ మంజూరుపై ఎమ్మెల్యే ప్రస్తావించాల్సింది అన్నారు. రాజకీయాలకు అతీతంగా సీసీఐ పునరుద్ధరణ కోసం గత రెండేళ్లుగా పోరాటం జరుగుతుందని, నెల రోజులుగా రైల్వేలైన్ సాధన కోసం ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించడంలో కేంద్రం, బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లానుంచి పార్లమెంట్ సభ్యుడితో పాటు అసెంబ్లికి బీజేపీ అభ్యర్థులను గెలిపించిన జిల్లా ప్రజల పట్ల బీజేపీ సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని తెలిపారు. ఇందులో సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, నాయకులు ఎస్.స్వామి, కె.ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

ఇచ్చోడ, ఫిబ్రవరి 10: ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రాంప్రసాద్ సూచించారు. శనివారం ఇచ్చోడ మండలంలోని అడేగామ(కె), తలమద్రి, మాదాపూర్ గ్రామాలలో రూ.500కు గ్యాస్ సిలిండర్ కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తుల ఇంటింటి పరిశీలనను ఆయన తనిఖీ చేశారు. అర్హులందరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితీ అధికారులు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అడేగామ(కె)లో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాంప్రసాద్

A VI ANAND FANTASY
From the Director of

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
విమల్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్లైమాల్ - సన్నతినగర్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఎస్‌టు నోమా - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
ఎ.ఎం.బి.మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - ఏఎంబి

వరంగల్	మురళి డీలక్స్ - జమ్మికుంట	మల్లికార్జున - తిరుమలగిరి
రాధిక ఎ/సి - వరంగల్	శ్రీరాజరాజేశ్వర - వేములవాడ	వెంకటేశ్వర - నకిరేకల్
ఏషియన్ - వరంగల్	**నిజామాబాద్**	సినీమాక్స్ - హాలియా
అమృత 70 - హన్మకొండ	విజయ - నిజామాబాద్	మనోజ్ 70 - దేవరకొండ
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	అచ్చిరెడ్డి - హాలియా
దేవి - జనగాం	సినిమాస్ - ఆర్మూర్	సుజన 70 - చిట్యాల
జయశ్రీ - నర్సంపేట్	వి. శాంతి - కామారెడ్డి	**ఆదిలాబాద్**
ఊర్వశి - భూపాలపల్లి	వెంకటేశ్వర - బోధన్	మహేశ్వర - ఆదిలాబాద్
జయా డీలక్స్ - వరకాల	మహేశ్వరి - బాన్సువాడ	వెంకటేశ్వర - మంచిర్యాల
MRR అల్లిపి - తొర్రూరు	**మహబూబ్‌నగర్**	తిరుమల - నిర్మల్
లక్ష్మి ఎ/సి - మరిపెడ	తిరుమల - మహబూబ్‌నగర్	బాలాజీ - బెల్లంపల్లి
ఖమ్మం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	**మెదక్**
శ్రీ తిరుమల - ఖమ్మం	రామకృష్ణ - షాద్‌నగర్	సినీమ్యాక్స్ - మెదక్
పూర్ణ - కొత్తగూడెం	శ్రీరామ 70 - వనపర్తి	ఏషియన్ - సిద్దిపేట
సాయి బాలాజీ - సత్తుపల్లి	మల్టీప్లెక్స్ - గద్వాల్	నటరాజ్ - సంగారెడ్డి
సత్యభాస్కర్ - మణుగూరు	మనోహర్ 70 - నారాయణపేట్	జ్యోతి - సదాశివపేట
కళాంజలి - ఇల్లందు	శ్రీ సాయిరాం - అచ్చంపేట	మోహన్ - జోగిపేట
శాంతి ఎ/సి - మధిర	రవి 70 - నాగర్‌కర్నూల్	సంతోష్ 70 - గజ్వేల్
లక్ష్మీ భవాని - అశ్వారావుపేట	పరమేశ్వరి - కొత్తకోట	**రంగారెడ్డి**
కరీంనగర్	అశోక 70 - కల్వకుర్తి	సినీమ్యాక్స్ - వికారాబాద్
సాయికృష్ణ - కరీంనగర్	శివసాయి ఎ/సి - జడ్చర్ల	శ్రీ తిరుమల - తాండూర్
ప్రతిమ - కరీంనగర్	వెంకటేశ్వర - ఆమనగల్	శ్రీభవాని ఎ/సి - పరిగి
శ్రీనివాస - కరీంనగర్	దేవి 70ఎంఎం - జడ్చర్ల	వెంకటేశ్వర - చేవెళ్ల
శ్రీనివాస - గోదావరిఖని	**నల్గొండ**	**రాయచూర్**
బాలాజీ - జగిత్యాల	నటరాజ్ - నల్గొండ	పూర్ణిమ - రాయచూర్
విమల్ ఎ/సి - సిరిసిల్ల	వెంకటేశ్వర - మిర్యాలగూడ	మరాట్ - రాయచూర్
సంగీత ఎ/సి - పెద్దపల్లి	ఎస్‌ఎం మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ	కనకదుర్గ - గంగావతి
శ్రీ రామ మల్టీప్లెక్స్ - హుజురాబాద్	సత్య ఎ/సి - సూర్యాపేట	కురుకు కుంట - సింధనూర్
SR శ్రీనివాస - మంథని	తిరుమల - సూర్యాపేట	అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి	GHR కాంప్లెక్స్ - కోదాడ	
అన్నపూర్ణ - హుజురాబాద్	వెంకటేశ్వర - భువనగిరి	

BLASTING BLOCKBUSTER **నేడే చూడండి**



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర : 150/- 100/-) 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర : 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర : 200/-) 8.00,9.00,11.00,12.00, 2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.00,12.50,4.10, 6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర : 295/- 350/-) 9.30,12.45,3.55,7.05,10.15	నెక్లెస్ సత్య - కవాడిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.00,3.40,4.20,7.40,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.50,12.05,1.00,2.50,4.20, 7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.45,1.05,4.25,7.45,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00

[illegible]

TRUE LOVE TRUE HIT **నేడే చూడండి**



(టికెట్ ధర : 110/- 80/- 50/-


సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.35,1.50,4.50	ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్‌టు నోమా - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,4.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 3.50,10.30	సినిమాస్ - బాలానగర్ 2.00,4.20	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25,7.25	సినిమాస్ - చందానగర్ 2.00,4.20	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,7.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30pm	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.35,7.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,7.35	మూవీటైమ్ - అమీర్‌పేట 4.20pm	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.00pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట 11.30,6.20
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50,10.50	ప్లైమాల్ - సన్నతినగర్ 1.35,11.10	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,4.30
గలేరియా - పంజాగుట్ట 10.00,7.15	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.50	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm
బికాస్ - హైటెక్‌సిటీ 12.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 1.30,7.50	షా షహెన్‌షా - చింతల్ 1.00,10.15
విమల్ - ఎర్రమంజిల్ 4.20,11.00	సుధా - శాలిబండ 10.05,7.25	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎ.ఎం.బి.మాల్ - కాచిగూడ 4.55,7.35		మూవీమ్యాక్స్ - ఏఎంబి 4.45,11.15

జెమిని ఎ/సి - వరంగల్	అమృత 70ఎంఎం - జనగాం	జెమిని ఎ/సి - మంచిర్యాల
విజయ ఎ/సి - వరంగల్	దీపా 70 - నిజామాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	నటరాజ్ 70 - నిజామాబాద్	మహేశ్వర - సిద్దిపేట
సినిమాస్ - కరీంనగర్	సినిమాస్ 70 - ఆర్మూర్	ఉమా 70 - సూర్యాపేట
మహేశ్వర - హనుమకొండ	మహాలక్ష్మి 70ఎంఎం - మహబూబ్‌నగర్	మల్లికార్జున - మిర్యాలగూడ
వెంకటేశ్వర 70 - గద్వాల్	జగదీశ్ 70ఎంఎం - కోదాడ	పూర్ణిమ సినిమాస్ - రాయచూర్



RAMAKRISHNA GLITTERATI

AMB CINEMAS GACHHIBOWLI	PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |

Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

MIRAJ: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR |	AAA CINEMAS AMEERPET
MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR	TIVOLI SECUNDERABAD
INDRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA	MOVIE MAX AMR MALL - MOULALI

PRIYA THEATRE MALLAPALLI	METRO THEATRE BAHADURPURA	SAI RAJA MUSHEERABAD

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో


ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్		
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25,7.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట 11.20,2.45,6.20,9.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,4.40,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
సినీ ప్లానెట్ - కొంపల్లి		
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00	లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్		ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ ఎ/సి - కాచిగూడ 8.00,11.15	మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BRహైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | గీతా 70 - నిజామాబాద్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
విమల్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ప్లైమాల్ - సన్నతినగర్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఎస్‌టు నోమా - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
ఎ.ఎం.బి.మాల్ - కాచిగూడ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - ఏఎంబి

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
బికాస్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ప్లైమాల్ - సన్నతినగర్
విమల్ - ఎర్రమంజిల్	సినీ ప్లానెట్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎస్‌టు నోమా - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - ఏఎంబి
ఎ.ఎం.బి.మాల్ - కాచిగూడ		



విద్యార్థులు తయారు చేసిన వంటలను రుచి చూస్తున్న అధికారులు

60 రుచులతో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

తలమడుగు, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థులు తయారు చేసిన 60 రకాల రుచుల వంటలతో అధికారులను ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నారులు చిట్టి చేతులతో చేసిన రకరకాల వంట రుచులతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేస్తూ ఇంటి వంటలు గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని కోరారు. పాఠశాల ఇలాంటి ఫుడ్ పెస్టివల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విక్రయించగా వచ్చిన డబ్బులతో సాయిలింగి వృద్ధాశ్రమానికి విరాళంగా అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందులో ఎస్సై ధనశ్రీ, హెచ్ఎం వెంకటరమణ, సీనియర్ ఉపాధ్యాయులు వినోద్‌కుమార్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నీతుల గంగన్న, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కేస్లాపూర్‌లో ఆధ్యాత్మిక వైభవం

- నాగోబా దేవత దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం
- ప్రత్యేక పూజలు.. మొక్కులు చెల్లించుకుంటున్న మెస్రం వంశీయులు
- 202 మంది కొత్త కోడళ్ల బేటింగ్
- రెండో రోజున సుదూర ప్రాంతాల నుంచి కేస్లాపూర్‌కు తరలివచ్చిన గిరిజనులు
- నేడు పెర్సాపేన్, బాన్‌పేన్‌లకు పూజలు
- అంగరంగ వైభవంగా కొనసాగుతున్న నాగోబా జాతర వేడుకలు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 10: ఆదివాసీ గిరిజనుల ఇలవేల్పు కేస్లాపూర్ నాగోబా జాతరకు శనివారం రెండో రోజు భక్తులు పోటెత్తారు. కాగా శుక్రవారం అర్ధరాత్రి మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో నాగోబా దేవతకు మహా పూజలతో నాగోబా జాతర ప్రారంభం కాగా, మెస్రం వంశీయులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు అర్ధరాత్రి ఒంటి గంటకు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం తెల్లవారు జామున మెస్రం వంశీయులు బేటింగ్ (కొత్త కోడళ్ల పరిచయం) కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రెండో రోజున మెస్రం వంశీయుల 202 మంది కొత్త కోడళ్లను బేటింగ్ చేయించారు. కాగా, పుష్యమాస అమావాస్య అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో అభిషేకించి మహా పూజలతో జాతరను మెస్రం వంశస్తులు ప్రారంభించగా, శనివారం వివిధ ప్రాంతాల నుంచి నాగోబాను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కేస్లాపూర్ సందడిగా మారింది.



ఆలయం వెనుక రూపాయి బిళ్ల పెట్టి మొక్కుతున్న భక్తులు

● తరలివచ్చిన కొత్త కోడళ్లు

కేస్లాపూర్ నాగోబా దేవత మహాపూజల్లో పాల్గొనేందుకు కొత్త కోడళ్లు తరలివచ్చారు. పూజల్లో భాగంగా రెండో రోజు శనివారం 202 మంది కొత్త కోడళ్లతో బేటింగ్ కార్యక్రమం కొనసాగింది. అంతకుముందు నాగోబా ప్రత్యేక పూజల్లో భాగంగా వేకువజామున స్థానిక కోనేరు వద్దకు కొత్త కుండలతో మెస్రం వంశీయుల కోడళ్లు తరలివచ్చారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం కోనేరులోని నీటిని కుండల్లో నింపుకుని ఆలయానికి సంప్రదాయ పద్ధతిలో తరలివెళ్లారు. అనంతరం ఆలయంలో నాగోబా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

● ఇరవై రెండు పొయ్యిలు

నాగోబా ఆలయ ప్రాంగణం పక్కన ఉన్న గోవ్వాడ్‌లో బస చేసిన మెస్రం వంశీయులు కితల వారీగా 22 పొయ్యిలు ఏర్పాటు చేసుకున్నారు. సంప్రదాయ వంటకాలు జొన్న గట్కాను వండి నాగోబాకు నైవేద్యాలు సమర్పించి కితల వారీగా సహపంక్తి భోజనాలు చేశారు. ఆదివారం నాగోబా ప్రధాన ఆలయం వెనుక పెర్సాపేన్, బాన్‌పేన్‌లు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావు, మెస్రం చిన్ను పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, కటోడ మెస్రం కోసు, కటోడ మెస్రం కోసేరావు, ప్రర్ధాంజీ, మెస్రం దాదారావు, మెస్రం తిరుపతి, మెస్రం హన్మంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.







● పూజలందుకుంటున్న నాగోబా,
● పక్కన మొక్కుతున్న భక్తులు



ఆలయంలో బారులు తీరిన భక్తులు



జొన్న గట్కాను తయారు చేస్తున్న మెస్రం మహిళలు

అమరావతి హాకీ టోర్నీకి జిల్లా క్రీడాకారులు

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 10: మహారాష్ట్రలోని అమరావతిలో జరిగే హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన హాకీ క్రీడాకారులు శనివారం బయలుదేరి వెళ్లారు. అమరావతిలో ఈనెల 11 నుంచి జరిగే ప్రైవేట్ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన క్రీడాకారులకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి తోడ్పాటును అందించారు. కార్యక్రమంలో హాకీ కోచ్‌లు రవి, శేఖర్, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, మేనేజర్ హిజాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

'పేపర్‌తో కూడిన వస్తువులను వాడాలి'

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 10: ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్‌తో కూడిన వస్తువులను వాడాలని నేషనల్ గ్రీన్ కార్ప్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ విద్యాసాగర్ సూచించారు. నేషనల్ గ్రీన్‌కార్ప్స్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్‌వల్ల కలిగే నష్టాల పై జిల్లా స్థాయి డ్రామ, రోల్ ప్లే పోటీలను నిర్వహించారు. శనివారం డైట్ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లాలోని ఎంపిక చేసిన 30 పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా నారాయణ, లచ్చిరాం, చంద్రశేఖర్, పొచ్చారెడ్డిలు వ్యవహరించి విద్యార్థుల డ్రామా, రోల్‌ప్లేకు మార్కులు వేశారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వల్ల అనేక అనార్థాలు ఉన్నాయన్నారు. వాటి గురించి విద్యార్థులకు తెలపడంలో భాగంగా జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. ప్లాస్టిక్‌కు బదులుగా ప్రత్యామ్నాయ మార్గాలపై డ్రామ, రోల్ ప్లే పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందిస్తామన్నారు. విద్యార్థులు కూడా ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాలను ఇంట్లో వివరించాలన్నారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్ కంటే నర్సయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోల రవికుమార్, సెక్టోరియల్ అధికారులు జె.నారాయణ, సుజాత్‌ఖాన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పిప్పల్‌కోటిలో శివాలయ ప్రారంభ పూజలు

భీంపూర్, ఫిబ్రవరి 10: మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించిన శివాలయాన్ని సంప్రదాయబద్ధ పూజలతో శివాలయాన్ని ప్రారంభించారు. మహిళలు డప్పు వాయిద్యాలతో శివాలయానికి వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. కాగా ఆదివారం వేద పండితులు విశేష పూజలు చేసి శివపార్వతుల విగ్రహాలను ప్రతిష్ఠ చేయనున్నారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవానికి చుట్టూ పక్కల గ్రామాల భక్తులు హాజరు కానున్నారు.

పారిశుధ్యం, నర్సరీలపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి

తాంసి, ఫిబ్రవరి 10: మండలంలోని ఆయా గ్రామాలలో చేపడుతున్న పారిశుధ్యం, నర్సరీలపై ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఎంపీవో స్వప్న శీల అన్నారు. పారిశుధ్యం పనులలో భాగంగా శనివారం మండలంలోని తాంసి, పొన్నారి, హస్నాపూర్ గ్రామాలలో ఆమె పర్యటించారు. పనులు ఎలా జరుగుతున్నాయో? క్షుణ్ణంగా పరిశీలించారు. నర్సరీలలో మొక్కలు ఏ మేరకు పెరుగుతున్నాయో చూశారు. పారిశుధ్యం పనులు ఎలా జరుగుతున్నాయో? పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుగుణంగా పారిశుధ్యం పనులను వేగవంతం చేయాలన్నారు. మొక్కల పెంపకంపై సంబంధిత శాఖ సిబ్బంది, అధికారులు, గ్రామాల కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

'మానసిక ఒత్తిడిని జయించాలి'

బోథ్, ఫిబ్రవరి 10: మానసిక ఒత్తిళ్లను అధిగమించేందుకు గాను విద్యార్థులు కృషి చేయాలని ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు పాటుపడాలని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత పేర్కొన్నారు. శనివారం గురుకుల కళాశాలలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎదుగుతున్న పిల్లల్లో మానసికంగా, శారీరకంగా ఎన్నోరకాల మార్పులు ఉంటాయన్నారు. ఇందులో స్కూల్ కౌన్సిల్ సెల్ మెంబర్ మాధవి, శైలజ, కమల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావుకు
భారతరత్న ప్రకటించడం హర్షనీయం



పీవీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 10 : మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ పీవీ నరసింహారావుకు ప్రతిష్టాత్మక భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షనీయమని పలువురు అన్నారు. బీజేపీ నాయకుడు రావుల రాంనాథ్ విడుదల చేసిన ప్రకటనలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పీవీ తొలి తెలంగాణ ప్రధానిగా పదవి చేపట్టడం తెలుగు జాతికే గర్వకారణమన్నారు. అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన పీవీకి గౌరవ ప్రదమైన భారత తర్న అవార్డు ప్రధాన మోదీ ప్రకటిస్తే కొందరు రాజకీయం తగదని హితవు పలికారు.

బీజేపీ కార్యాలయంలో...

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి లభించిన గుర్తింపుగా భారతరత్న అని అభివర్ణించారు. జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి, అయ్యన్నగారి భూమయ్య, సామ రాజేశ్వర్ రెడ్డి, సాగర్, కే. వెంకటేష్, రజని వైద్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రచయితల వేదిక పీవీకి భారత రత్న ప్రకటించడం పట్ల హర్షాతిరేకం వ్యక్తం చేసింది. కవులు శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పీవీ ఖ్యాతిని కొనియాడారు. బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు భారత రత్న లభించడం అరుదైన గౌరవమని వ్యాఖ్యానించారు. దామెర రాములు, నేరెళ్ల హనుమంతు, యు. కృష్ణంరాజు, శివప్రసాద్, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

● ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్

భైంసా, ఫిబ్రవరి 10 : ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా నియోజక వర్గ పరిధిలో పార్టీ పటిష్టతకు పకడ్బంధీ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ పిలుపునిచ్చారు. శనివారం భైంసాలోని పార్టీ కార్యాలయంలో లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులన్నీ సన్నద్ధమవ్వాలన్నారు. కార్యకర్తలంతా కార్యోణ్ముకులై ఎన్నికల పోరుకు సమాయత్తం కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలపై గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన హవర్గా ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మీసాయరెడ్డి, ,వాటోలి మాజీ సర్పంచ్ రవితో పాటు పలువురు మాజీ సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఇందులో పార్టీ లోకేశ్వరం మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సోమ సుధీర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎడ్‌బిడ్‌లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

రాష్ట్రస్థాయికి ఎంపికైన 24 మంది క్రీడాకారులు

ముథోల్, ఫిబ్రవరి 10 : నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ పి. సుదర్శన్‌రెడ్డి స్మారక మెమోరియల్ ఆధ్వర్యంలో మండలంలోని ఎడ్‌బిడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ కబడ్డీ సెలక్షన్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 200ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 75 మంది బాలికలు, 125 మంది బాలురు పాల్గొన్నారు. అయితే 12 మంది బాలురు, 12 మంది బాలికలు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వీరు ఈ నెల 16 నుంచి 20 తేదీలలో సూర్యాపేలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహచార్యులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సునీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రేమలత, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్, పాఠశాల పీఈటీ శ్రీధర్‌రెడ్డి, ఆయా పాఠశాలల పీఈటీలు సంజీవ్, నవీన్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రూప్-4 ఫలితాల్లో
మెరిసిన నిర్మల్ తేజం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 10 : శనివారం విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో నిర్మల్ పట్టణానికి చెందిన కత్రోజు విజయ్ రాష్ట్ర స్థాయిలో 73వ ర్యాంకు సాధించాడు. రాష్ట్రం మొత్తం మీద 8,700 ఉద్యోగాలకు సుమారు 7 లక్షల మంది పరీక్ష రాయగా అందులో విజయ్ సాధించిన ర్యాంకు నిర్మల్ జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే తపనతో గత రెండు సంవత్సరాల నుంచి హైదరాబాద్‌లో ప్రిపేర్ అయ్యాడు.

అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు


నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 10 : అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు దీక్ష జూనియర్ కళాశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 25 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ అండ్ వేదిక్ మ్యాథ్స్ పోటీలో పాల్గొన్న 300ల విద్యార్థులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో 24 మంది పిల్లలు విజేతలుగా ఎంపికయ్యారు. వీరు ఫిబ్రవరి 25న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని విశ్వం స్కూల్ ల్యాబ్ రీజనల్ మేనేజర్ వినాయక్, జోనల్ మేనేజర్ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిర్మల్ టౌన్ ఎస్సై శంకర్ హాజరయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు హాజరయ్యారు. విశ్వంటీం స్రవంతి, లక్ష్మీనర్సయ్య, సాగర్, శివ, స్రవంతి, నిశ్చల, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు జిల్లా విద్యార్థులు

ముథోల్, ఫిబ్రవరి 10 : మండల కేంద్రమైన ముథోల్‌లోని ఒక ఉన్నత పాఠశాలకు చెందిన సంజన, గురుచరణ్ (సీనియర్ విభాగంలో), శృతి, మనోహర్ అనే విద్యార్థులు (జూనియర్ విభాగంలో) రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దీంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధిత కుటుంబానికి
పూర్వ విద్యార్థుల సాయం

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 10 : మండల కేంద్రానికి చెందిన బిట్లింగ్ సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతనితో కలిసి చదువుకున్న 1995-1996 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం నలభైవేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేసారు.







జిల్లాలో టూరిజంపై నిర్లక్ష్యం



- పర్యాటక ప్రదేశాల్లో కరువైన సౌకర్యాలు
- నిలిచిపోయిన హరిత రిసార్ట్ పనులు
- పర్యాటకానికి నిధుల కొరత
- ఇప్పటికైనా నిధులు మంజూరు చేయాలంటున్న స్థానికులు

నిర్మల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : అపారమైన ప్రకృతి వనరులు, చారిత్రక కట్టడాలు, పురాతన దేవాలయాలకు నెలవుగా ఉన్న నిర్మల్ జిల్లాను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం టూరిజం కారిడార్ ఏర్పాటుకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగానే అప్పటి పర్యాటక శాఖ కమిషనర్ సైతం నిర్మల్ జిల్లాలోని టూరిస్ట్ ప్రాంతాలను సందర్శించి కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందింపజేశారు. దాదాపు 50 కోట్ల రూపాయలతో ఈ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలని తలపెట్టారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను కలుపుతూ రూట్‌మ్యాప్‌ను సైతం సిద్ధం చేశారు. రైల్వేసౌకర్యం ఉన్న బాసర నుంచి ఇటు కవ్వాల్ అభయారణ్యం అటు కుంటాల వాటర్‌ఫాల్ వరకు ఈ రూట్‌మ్యాప్‌ను రూపొందించారు. నిర్మల్‌టౌన్‌ను కేంద్రంగా చేసుకొని మూడు వైపులా ఈ టూరిజం కారిడార్‌ను అనుసంధానం చేయాలని తలపెట్టారు. ఇందులో భాగంగానే బాసర సరస్వతీదేవి ఆలయ అభివృద్ధికి రూ.50 కోట్లతో మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేశారు. దీనికి అనుగుణంగా ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అప్పట్లో భావించారు. బాసర సరస్వతి దేవి ఆలయం నుంచి మొదలుకొని మార్గమధ్యంలోని కదిలి పాపహారేశ్వరాలయం, కాల్వ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు మామడ మండలంలోని చారిత్రక బూరుగుపల్లి రాజరాజేశ్వరాలయాన్ని లింకప్ చేశారు. అలాగే నిర్మల్ టౌన్‌లోని గండిరామన్న సాయిబాబా మందిరం మల్లన్నగుట్ట హరిహరక్షేత్రంను ఈ కారిడార్ పరిధిలోకి చేర్చారు. చారిత్రక దేవాలయాలన్నింటిని సందర్శించే విధంగా టెంపుల్ కారిడార్‌ను రూపొందించిన అధికారులు ఇక సహజ సిద్ధమైన ప్రకృతి వనరులు, కోటలు, బురుజులను కలుపుతూ ఈ కారిడార్‌ను విస్తరించారు. నిర్మల్‌టౌన్‌లోని శ్యామ్‌ఘడ్, బత్తీస్‌ఘడ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకట్టుకోవాలని భావించారు. దీని కోసం గాను ఈ రెండు హోటళ్ల వద్ద కొంతమేర పనులు కూడా చేపట్టారు. ముఖ్యంగా శ్యామ్‌ఘడ్ వద్ద ఆకర్షణీయమైన లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే కోట లోపల కూడా కొంత అభివృద్ధి పనులను చేపట్టారు. దీంతోపాటు ఈ కోట వద్ద పర్యాటకశాఖ ఓ టూరిస్ట్ ప్లాజాను కూడా నిర్మించింది. పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఈ కోటను సందర్శించేందుకు పర్యాటకులు వెనుకాడుతున్నారు. ఇక్కడ నుంచి ఎస్సారెస్పీ ప్రాజెక్టు, సోన్ గోదావరి పాత బ్రిడ్జి, కడెం ప్రాజెక్టులను కూడా ఈ కోటలకు లింకేజీ చేశారు. కడెం ప్రాజెక్టు సందర్శన తర్వాత కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించే విధంగా ఈ టూరిజం కారిడార్‌లో ప్రతిపాదించారు. దీంతో పాటు నిర్మల్ సమీపంలోని కుంటాల వాటర్‌ఫాల్, పొచ్చెర వాటర్‌ఫాల్‌ను కూడా ఈ టూరిజం కారిడార్ పరిధిలోకి తీసుకొచ్చారు. అయితే ఇప్పటివరకు కూడా ఏ ఒక్క టూరిజం ప్రదేశం వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్న ఆరోపణలున్నాయి. ఈ టూరిజం కారిడార్‌కు సంబంధించి అవసరమయ్యే నిధులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సంబంధిత అధికారులు పనులు చేపట్టలేకపోయారంటున్నారు. కేవలం కాగితాలపై ప్రతిపాదనలకే ఈ టూరిజం కారిడార్‌ను పరిమితం చేశారే తప్ప ఎక్కడ కూడా చిత్తశుద్ధితో నిధుల మంజూరు కానీ పనులు చేపట్టడం కానీ జరగకపోవడం జిల్లా పర్యాటక రంగానికి శాపంగా మారిందని అంటున్నారు.


బాసర వద్ద గోదావరి

మొదటి నుంచి నిధుల విడుదలలైన నిర్లక్ష్యం

గత రెండేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మల్ జిల్లాలో టూరిజం కారిడార్ కోసం సంబంధిత శాఖ అధికారుల చేత ప్రతిపాదనలు రూపొందింపజేసింది. దీనికోసం గాను 50 కోట్ల రూపాయలతో అంచనాలను సైతం అధికారులు తయారు చేశారు. అయితే ఈ ప్రతిపాదనకు అనుగుణంగా రాష్ట్ర టూరిజం శాఖ కమిషనర్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు ఇక్కడి పలు పర్యాటక ప్రదేశాలను సందర్శించారు. ఈ ప్రదేశాల్లో చేట్టాల్సిన అభివృద్ధి పనులపై కూడా సూచనలు జారీ చేశారు. అలాగే నిధులు మంజూరు విషయమై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి నివేదికలు అందించారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ ప్రతిపాదనలను కాగితాలకే పరిమితం చేసి చేతులు దులుపుకుంది. ఎక్కడ కూడా నయా పైసా విడుదల చేయకపోవడంతో ఈ ప్రతిపాదనలు నిలిచిపోయాయి.

నిధుల కొరతతో నిలిచిపోయిన హరిత రిసార్ట్

టూరిజం కారిడార్‌ను రూపొందించే క్రమంలో నిర్మల్‌ను సెంటర్ పాయింట్‌గా చేసుకోవాలని ప్రతిపాదించారు. ఇప్పటికే నిర్మల్‌లో అనుకూలమైన రవాణా సౌకర్యంతో పాటు లాడ్జిలు, ఇతర హోటళ్లు పెద్దసంఖ్యలో ఉన్నాయి. దీనికి తోడుగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో హరిత రిసార్ట్‌ను కూడా నిర్మించే ప్రతిపాదనను చేపట్టారు. దాదాపు పది కోట్ల రూపాయలతో ఇక్కడి ఐబీలో హరిత రిసార్ట్ నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే ఎప్పటికప్పుడు నిధులు విడుదల కాకపోవడంతో ప్రస్తుతం రిసార్ట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నిర్మల్‌లో హరిత రిసార్ట్ నిర్మానం జరిగినట్లయితే పర్యాటకులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. ఓవైపు పర్యాటకులకు విడిది సౌకర్యంతో పాటు టూరిజం శాఖకు ఆదాయాన్ని కూడా సమకూర్చే విధంగా ఈ రిసార్ట్‌ను డిజైన్ చేశారు.

వైభవంగా సాగుతున్న
సాయినాథుడి వార్షికోత్సవ వేడుకలు


ఆలయ ఆవరణలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

ఖానాపూర్, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ శివ సాయి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం ఆలయ ఆవరణలో మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమానికి మహిళలు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం కొనసాగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు వస్త్రాలను అందజేశారు.

బీడీ కార్మికులకు 26 రోజుల పని కల్పించాలి

- తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్


భైంసాలో బీడీ కార్మికులు, యూనియన్ ప్రతినిధుల ధర్నా

భైంసా, ఫిబ్రవరి 10 : బీడీ కార్మికులందరికీ చట్టప్రకారం నెలకు 26 రోజుల పని కల్పించాలని తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యశివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.హరితలు డిమాండ్ చేశారు. శనివారం సంబంధిత విషయంలో డివిజన్ పరిధిలోని ఆయా మండలాల బీడీ కార్మికులతో కలిసి భైంసాలోని శివసాగర్ సెంటర్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ గత కొంత కాలంగా యాజమాన్యాలు బీడీ కార్మికులకు నామమాత్రంగా ఎనిమిది నుంచి తొమ్మిది రోజులు మాత్రమే పనికల్పించి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో పని లేకపోవడం మూలంగా బీడీ కార్మికుల కుటుంబాల జీవన పరిస్థితులు ఆగమ్యగోచరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టం ప్రకారం నెలకు 26 రోజుల పని ఎక్కడ కూడా కల్పించడం లేదని అవేదన వ్యక్తం చేశారు. తక్కువ రోజుల పని దినాలు ఉండటంతో వేతనం తక్కువగా వస్తుండటంతో బీడీ కార్మికుల కుటుంబాలు అర్ధాకలితో కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. ఆర్థిక ఇబ్బందులతో బీడీ కార్మికులు విలవిలలాడిపోతున్నారని పేర్కొన్నారు. యాజమాన్యాలు ఇకనైనా తీరు మార్చుకొని నెలకు 26 రోజుల పని కల్పించాలన్నారు. ఇదే క్రమంలో వేయి బీడిలకు సరిపడా ఆకు, తంబాకు ఇవ్వాలని, పీఎఫ్ కార్మికులందరికీ వెంటనే పీఎఫ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సంబంధిత విషయంలో శివసాగర్ యాజమాన్యానికి 26 రోజుల పని కల్పించేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందచేశారు.

పీవీ నరసింహారావును
కాంగ్రెస్ పట్టించుకోలేదనడం సరికాదు

- కాంగ్రెస్ నాయకుడు మల్లారెడ్డి

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 10 : మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావును కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు న్యాయవాది మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పీవీ కుమార్తెకు ఎమ్మెల్సీ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ గౌరవించిందనడం ఆ యన అజ్ఞానానికి నిదర్శనమని తెలిపారు. పీవీకి కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన గౌరవం ఈ నాయకుడికి ఇవ్వలేద న్నారు. కాంగ్రెస్ పార్టీయే పీవీని ప్రధానిగాను, కేంద్ర మంత్రిగాను సముచిత పదవులు కల్పించి గౌరవించిం దని గుర్తు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మణచాంద బీఆర్ఎస్ నాయకులు


హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో
కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్ష్మణచాంద నాయకులు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 10 : ఏఐసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్ నందు లక్ష్మణచాంద బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ జడ్పీటీసీ మేడి నారాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ నరేష్ రెడ్డి, ధర్మారం తాజా మాజీ సర్పంచ్ కురుమ రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురాల లింగారెడ్డి, మునిపెల్లి మాజీ ఉప సర్పంచ్ రాంపెల్లి రమేష్, కంజర్ ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, మండల మేర సంఘం అధ్యక్షుడు పూసాల గోవర్ధన్, నాయకులు బాపట్ల ఆశన్న, రమణ, బాపట్ల అరవింద్, అయిట్ల సుదర్శన్, కిరణ్ ఠాకూర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ అట్ల రామ్‌రెడ్డి, నాయకులు అబ్బడి ప్రతాప్‌రెడ్డి, అట్ల రవీందర్‌రెడ్డి, అట్ల చిన్న రామ్‌రెడ్డి, తునికి నారాయణ, ఈటెల శ్రీను, నల్ల రాజశేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు నగేష్, తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న పూడికతీత పనులు


మండల కేంద్రంలోని మురికి కాలువల్లో పూడికతీత పనులు చేపడుతున్న దృశ్యం

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని ప్రధాన మురికినీటి కాలువలను శనివారం యంపీవో శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి వీణారెడ్డి, జేసీబీతో పూడికతీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా యంపీవో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ శనివారం గ్రామప్రజలు మురికినీటి కాలువలపై సెప్టిక్ ట్యాంకులు, అక్రమ కట్టడాలు చేపట్టినట్లు పిర్యాదు రావడంతో స్దానిక వాడల్లో ప్రజలతో కలిసి పరిశీలించామన్నారు. రెండు నెలల తరువాత గ్రామసభలో తీర్మానాలు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేక అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

'ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించాలి'

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 10 : ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి, పాఠశాల పర్యవేక్షణ అధికారి పోస్టులకు పదోన్నతులు కల్పించాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్ ఒక ప్రకటనలో కోరారు.

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మిక పర్యటన


వడ్యాల్‌లో ఆకస్మికంగా పర్యటిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 10 : నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. వడ్యాల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష బాగా రాసిన రాజేశ్వరి అనే అమ్మాయిని ప్రశంసించారు. మధ్యాహ్న భోజనం అందుతున్న తీరును, మన ఊరు - మన బడి అభివృద్ధి పనులను పరిశీలించారు. బీసీ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలని జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శేఖర్, ఎంపీఈవో నసిరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాజు వర్మ, స్థానిక నాయకులు అట్ల రామ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

అలేఖ్యకు న్యాయం చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

- ఖానాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన
- కొవ్వొత్తులతో ర్యాలీ
- కేవలం హంతకుడొక్కడి అరెస్టుతోనే పోలీసులు సరిపెట్టడంపై ఆగ్రహం


అంబేద్కర్ చౌక్‌లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న నాయకులు


ఖానాపూర్‌లో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఖానాపూర్, ఫిబ్రవరి 10 : ఇటీవల ఖానాపూర్ పట్టణంలో దారుణమైన హత్యకు గురైన అలేఖ్యకు న్యాయం చేసేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. అలేఖ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి ఖానాపూర్ పట్టణంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ నుంచి తెలంగాణ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అలేఖ్య మృతి పట్ల ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ మోహన్‌ను కలిసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్రె గంగాధర్, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ రాజుర సత్యం, కౌన్సిలర్లు కావలి సంతోష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పరిమి సురేష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జన్నారపు శంకర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, దళిత సంఘాల జిల్లా నాయకులు మ్యాదరి రాజేశ్వర్, నేత శ్యామ్, ద్యావతి రాజేశ్వర్, సంగర్తి రాజన్న, రాసమల్ల అశోక్, బొమ్మెన రాకేష్, రెడ్డిమల్ల ఏసుదాస్, ప్రణీత్, రాజ్ కుమార్, తదితరులున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన అలేఖ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఖానాపూర్‌లోని అలేఖ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి నంది సమత, ప్రధాన కార్యదర్శి కట్ట లక్ష్మీ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ ఉమ్మడి జిల్లా నంది రామయ్య, నిర్మల్ జిల్లా అధ్యక్షులు కే. రాజన్న, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు తిలక్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రేమిస్తున్నానని వెంటపడి అమ్మాయి వద్దన్నప్పటికీ పెద్ద మనుషుల సమక్షంలో మరోసారి అమ్మాయి జోలికి రానని చెప్పి అత్యంత కిరాతకంగా అలేఖ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ హత్య కేసులో కేవలం హంతకుడు జూకింది శ్రీకాంత్‌ను మాత్రమే అరెస్టు చేసి పోలీసులు నామ మాత్రపు చర్యలు చేపట్టడం సరికాదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టైలరింగ్ నేర్చుకునేందుకు వెళ్లి తిరిగి వస్తున్న అలేఖ్యను శ్రీకాంత్ హత్య చేయడంలో అత్యంత కీలకపాత్ర అతని తల్లి, అతని సోదరుడన్నారు. ఈ ముగ్గురితో పాటు అలేఖ్యను హత్య చేయడంలో హంతకుడు శ్రీకాంత్‌కు సహకరించిన మిగతా వారందరినీ అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక కుటుంబాన్ని సమూలంగా నాశనం చేయాలనే అత్యంత కిరాతకమైన ఆలోచనలతో ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వారి నేరపూరిత వైఖరిని స్పష్టం చేస్తుందన్నారు. అమ్మాయి దినచర్యను గమనించి ఆమె రాకపోకలను గుర్తించి వేట కొడవలితో నరికి చంపడం దారుణమైన ఘటన అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేయబడిన యువతి కేవలం దళిత సామాజిక వర్గానికి చెందినదైనందునే ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు స్పందించడం లేదని మండిపడ్డారు. ఒక కుటుంబంలో ఒక అమ్మాయిని హత్య చేసి మరో ఇద్దరిని అత్యంత కిరాతకంగా నరికి ఈ సమాజంలో ఉన్న బాధ్యత గల వ్యక్తులు స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రేమిస్తున్నానని చెప్పి వ్యక్తి అత్యంత కిరాత కంగా ప్రాణం ఎలా తీస్తాడని అతనిది ప్రేమ కాదని ఉన్మాదమని మండిపడ్డారు. ఇటువంటి ఉన్మాదులతో సమాజానికి అత్యంత ప్రమాదమని వారిని కఠినంగా శిక్షించేందుకు వెంటనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ముగ్గురు నిందితులతో పాటు వారికి సహకరించిన వారందరికీ కఠినమైన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రేమ పేరిట అమ్మాయిని నరికి చంపడమే కాకుండా అడ్డు వచ్చిన అలేఖ్య వదిన జయశీలను అల్లుడు మూడేళ్ల రియాన్స్‌ను విచక్షణా రహితంగా నరికిన కిరాతకుడు జూకింది శ్రీకాంత్ తరపున కేసును వాదించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏ లాయర్ కూడా ముందుకు రావద్దని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం అలేఖ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన ప్రజా సంఘాల నాయకులు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలేఖ్యకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

అలేఖ్య హత్య కేసులో నిందితుడి తరపున వాదించొద్దు

పట్టణ నడిబొడ్డున అలేఖ్యను అత్యంత కిరాతకంగా నరికి చంపిన నిందితుడు జూకింది శ్రీకాంత్ తరపున ఎవరు కేసు వాదించొద్దని అలేఖ్య కుటుంబ సభ్యులు, ఖానాపూర్‌కు చెందిన చిరుత యూత్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని బార్ అసోసియేషన్‌లకు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాలను అందజేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ లాయర్ కూడా కిరాతకుడికి న్యాయసహాయం అందించవద్దని వారు వేడుకున్నారు. తమ ఇంట్లో జరిగిన నష్టం ఇకపై ఏ ఇంట్లో జరగకూడదని మరో ఆడపిల్లపై ఇటువంటి దారుణాలు జరగకుండా ఉండాలంటే ఖచ్చితంగా హంతకులకు కఠిన శిక్ష పడాలని వారు న్యాయవాదులను కోరారు. ఈ విషయంపై స్పందించిన ఖానాపూర్ బార్ అసోసియేషన్ బృందం అలేఖ్యకు న్యాయం జరిగేందుకు తమవంతుగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుగ్లావత్ కిషోర్ నాయక్, షబ్బీర్ పాషా, చిరుత యూత్ సభ్యులు కోరండ్ల సుధీర్, విపిన్ సింగ్, కత్తుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అడవి పంది దాడిలో
ఒకరికి తీవ్రగాయాలు

108లో ఆసుపత్రికి తరలింపు



నర్సాపూర్ (జి), జనవరి 10 : మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం అడవి పంది దాడిలో దండ్ల ఎల్లన అనే వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో అడవిపంది దాడి చేయడంతో ముఖానికి తలకు తీవ్రగాయాలు అయ్యాయి. స్దానికంగా వైద్యులు వైద్యం అందించి కుట్లు వేసినా రక్తం ఎక్కువగా పోవడంతో 108లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్బంగా తాజా మాజీ సర్పంచ్ సూరకంటి గోవింద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామం చుట్టూ ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్ ఉండటంతో అడవిపందులు ఎక్కువగా ఉన్నాయని అటవీ శాఖ అధికారులు స్పందించి రైతులు వేసిన పంటలకు నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని దండ్ల ఎల్లన్న కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

17న అద్దెకు
ఎస్సీ కార్పొరేషన్ షాపుల వేలం

నిర్మల్ కల్చరల్, ఫిబ్రవరి 10 : నిర్మల్‌లోని ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన దుకాణాలు ఆర్డీవో కార్యాలయం ఆవరణలో అద్దెకు ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తున్నట్లు ఈడీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 11:30 గంటలకు వేలం ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 15లోపు 50 వేల ఈఎండీ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునన్నారు. వివరాలకు 8522833500 నంబరును సంప్రదించాలని కోరారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

భైంసా, ఫిబ్రవరి 10 : పట్టణ పరిధిలోని చౌదరీగల్లి ప్రాంతానికి చెందిన సయద్య జాబీర్ అనే మట్కా జూదపు నిర్వాహకుడిని అరెస్టు చేసినట్లుగా భైంసా టౌన్ సీఐ రాజారెడ్డి వెల్లడించారు. శనివారం సంబంధిత ఘటన వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిలా, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచనలతో పక్కా సమాచారం మేరకు శుక్రవారం సయ్యద్ జాబీర్‌ను అదుపులోకి తీసుకొని విచారించినట్లుగా పెర్కొన్నారు. ఇందులో సదరు వ్యక్తి తాను మట్కా జూదాన్ని నిర్వహిస్తున్నట్లుగా అంగీకరించినట్లుగా తెలిపారు. ఇదే సమయంలో సంబంధిత వ్యక్తిని సోదా చేసి అతని వద్ద గల రూ.8790 నగదుతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనపరుచుకున్నట్లుగా వెల్లడించారు.

ఆరు గ్యారంటీల దరఖాస్తుల పరిశీలన

నర్సాపూర్(జి), ఫిబ్రవరి 10 : నూతన మండలంలో సబ్సిడి సిలిండర్ పథకానిక ఫీల్డ్ వెరిఫికేషన్ చేపట్టారు. మండలంలో సబ్సిడి సిలిండర్ కొరకు 2048 దరఖాస్తులు రాగా 1164 దరఖాస్తులు వెరిఫికేషన్ చేసినట్లు యంపీవో శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి వీణారెడ్డి తెలిపారు. కొందరు గ్యాస్ సిలెండర్‌కు లింక్ ఉన్న ఫోన్ నంబర్లు అందించక పోవడంతో 884 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు , ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.